

# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



## బీసీ హాస్టళ్ల పనితీరు మెరుగుకు త్వరలో ఇన్‌స్పెక్షన్ యాప్

- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత వెల్లడి

9

## 76 లక్షలు దాటిన సభ్యత్వాలు



- సభ్యత్వ నమోదులో టీడీపీ రికార్డు
- పార్టీపై ప్రజా విశ్వాసానికి నిదర్శనం
- రూ.5 లక్షల బీమా అందించే పార్టీ టీడీపీ
- శాశ్వత సభ్యత్వ నిధులూ శ్రేణుల సంక్షేమానికే..
- త్వరలోనే నామినేటెడ్ పదవుల మరో లిస్టు
- సూపర్ సిక్స్‌ను అమలు చేసి చూపిస్తా
- పార్టీ నేతలతో చంద్రబాబు టెలికాన్ఫరెన్స్

3

## సున్నిత అంశాలపై ఆచితూచి మాట్లాడండి

మంత్రులకు చంద్రబాబు హితవు

2

# మూడేళ్లలో అమరావతి

## రాజధాని పనులకు మంత్రిమండలి గ్రీన్‌సిగ్నల్



- జేజేఎం పనుల పునఃపరిశీలన, కొత్తగా టెండర్లు
- ధాన్యం కొనుగోలుకు అదనంగా రూ.వెయ్యి కోట్ల మార్క్‌ఫెడ్ రుణం
- ఎన్టీపీసీతో కలిసి ఉమ్మడిగా విద్యుత్ ప్లాంట్ల ఏర్పాట్లు
- ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనానికి ఓకే
- 21 అంశాలపై లోతుగా చర్చించిన మంత్రిమండలి
- సీఎం చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ భేటీ
- వివరాలు వెల్లడించిన సమాచార మంత్రి కొలుసు

2




## యువతకు ఉద్యోగాలే లక్ష్యం

### 3 సంస్థలతో సీడాప్ ఒప్పందాలు

- మంత్రి లోకేష్ సమక్షంలో ఎంఓయూలు
- విదేశాల్లో ఉద్యోగాల కల్పనకు 2కామ్స్‌తో కీలక ఒప్పందం

3



## ఎన్టీఆర్ ట్రస్ట్ ప్రజాసేవకే అంకితం

- సేవా కార్యక్రమాలను మరింత విస్తరిస్తాం
- ట్రస్ట్ ద్వారా విద్యా, వైద్య రంగాల్లో ఉపాధి కల్పిస్తాం
- నారా భువనేశ్వరి స్పష్టీకరణ
- కుప్పంలో పలువురికి తోపుడు బండ్లు, కుట్టు మిషన్లు, మూడు చక్రాల వాహనాలు, వినికిడి పరికరాలు పంపిణీ

6

## యువత చేతిలోనే దేశ భవిష్యత్



- కష్టపడితే విజయం మీ సొంతం
- లక్ష్యంతో ముందుకెళితే అద్భుతాలు సృష్టించవచ్చు
- ఐటీ రంగంలోనూ మహిళలు రాణించడం సంతోషకరం
- నిత్యం ప్రజల గురించి ఆలోచించే చంద్రబాబే నాకు స్ఫూర్తి
- కుప్పం డిగ్రీ కాలేజీ విద్యార్థులతో ముఖాముఖిలో నారా భువనేశ్వరి

4



## 100 అడుగుల ఎన్టీఆర్ విగ్రహం.. నాలెడ్జ్ సెంటర్ ఏర్పాటుకు స్థలం

- తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి సానుకూల స్పందన
- కృతజ్ఞతలు తెలిపిన ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ చైర్మన్ జనార్దన్

5

## అభివృద్ధిలో దేశానికే ఆదర్శంగా కుప్పం

- తీర్చిదిద్దుతామని నారా భువనేశ్వరి ఉద్ఘాటన
- ఎన్టీఆర్ ట్రస్ట్ తరపున మహిళలకు ఆర్థిక చేయూత
- ఉచితంగా డీఎస్సీ కోచింగ్, మెటీరియల్
- కుప్పం స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లో అదనపు తరగతులను ప్రారంభించిన భువనేశ్వరి

5





## లంచం తీసుకుని తహసీల్దారు నిర్వాకం

- ఒకరి భూమిని..మరొకరి పేరుపై మార్చేశారు
- ప్రజావినతుల కార్యక్రమంలో బాధితురాలి ఫిర్యాదు
- అర్జీలు స్వీకరించిన పంచుమర్తి అనురాధ, గండి బాబ్జి

8

### లోపలి పేజీల్లో..

## పూర్తిస్థాయి సైకోగా మారిన జగన్

- ఆరు నెలలకే ప్రభుత్వ వ్యతిరేకత అంటూ పిచ్చి ప్రేలాపనలు
- పార్టీని వీడుతున్న నేతలను ఆపేందుకు అబద్ధాలు
- ఓటమిని జీర్ణించుకోలేక ఊహాలోకంలో విహారం
- మంత్రి అనగాని సత్యప్రసాద్ ధ్వజం

9

## ఫైబర్‌నెట్‌ను పూర్తిగా ప్రక్షాళన చేస్తాం

- నివేదిక రాగానే గత ప్రభుత్వంలో అవినీతి వెల్లడిస్తాం
- వ్యూహం సినిమా ప్రదర్శనకు రూ.2.15 కోట్లు ఇచ్చారు
- రూ.1262 కోట్ల అప్పులతో దివాలా తీయించారు
- తక్కువ ధరకే సేవలు.. రూ.50 లక్షల కనెక్షన్లే లక్ష్యం
- ఏపీ ఫైబర్‌నెట్ చైర్మన్ జి.వి.రెడ్డి వెల్లడి

8

## క్రీడాకారులకు దిక్సూచిలా క్రీడా యాప్

- ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో సేవలు
- డిజిటల్ సర్టిఫికెట్లు ఇచ్చే తొలి రాష్ట్రంగా ఏపీ
- మంత్రి మండిపల్లి

7

చైతన్యరథం

# మూడేళ్లలో అమరావతి

- రాజధాని పనులకు మంత్రిమండలి గ్రీన్‌సిగ్నల్
- జేజేఎం పనుల పునఃపరిశీలన, కొత్తగా టెండర్లు
- ధాన్యం కొనుగోలుకు అదనంగా రూ.వెయ్యి కోట్ల మార్క్‌ఫెడ్ రుణం
- ఎన్టీపీసీతో కలిసి ఉమ్మడిగా విద్యుత్ ప్లాంట్ల ఏర్పాట్లు
- కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనానికి ఓకే
- 21 అంశాలపై లోతుగా చర్చించిన మంత్రిమండలి
- సీఎం చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ భేటీ
- వివరాలు వెల్లడించిన సమాచార మంత్రి కొలుసు



అమరావతి (చైతన్య రథం): సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశంలో 21 అంశాలపై చర్చ జరిగిందని మంత్రి పార్థసారథి వెల్లడించారు. గత ప్రభుత్వం జల్ జీవన్ మిషన్ పథకాన్ని నిర్వీర్యం చేసిందన్నారు. జేజేఎం పథకానికి కేంద్రం ప్రతిపాదనలు కోరితే... కేవలం రూ.26,804 కోట్లతో ప్రతిపాదనలు పంపి వైసీపీ సర్కారు రాష్ట్రానికి అన్యాయం చేసిందన్నారు. అప్పటికీ కేంద్రం ప్రతిపాదించిన మొత్తాన్ని మంజూరు చేసినా.. రూ.4 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేయగలిగారని దుయ్యబట్టారు. చిన్న రాష్ట్రాలు కూడా రూ.లక్ష కోట్లకు పనులు చేసుకున్నాయంటూ కేరళను ప్రస్తావించారు. ఈ నేపథ్యంలో గతంలో చేపట్టకుండా నిలిచిపోయిన పనులు పునఃపరిశీలిస్తామన్నారు. పరిశీలన తర్వాత ప్రాజెక్టులు తిరిగి చేపట్టేందుకు కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. మంత్రి వర్గ నిర్ణయాలను మంత్రి మీడియాకు వెల్లడించారు. జేజేఎం కోసం గత ప్రభుత్వం పిలిచిన టెండర్లను రద్దుచేసి మళ్లీ కొత్తగా టెండర్లు పిలిచేందుకు మంత్రిమండలి ఆమోదం తెలిపిందని కొలుసు వెల్లడించారు. అదేవిధంగా 33,717 ప్రాజెక్టులు వివిధ దశల్లో ఉన్నాయని, వాటన్నింటినీ నిర్దిష్ట సమయంలో పూర్తి చేయడానికి కేబినెట్ అనుమతించిందన్నారు. వీటిలో ముఖ్యంగా పులివెందుల, ద్రోణాచలం మరియు ఉద్దానంలో తీవ్ర నీటి ఎద్దడి ఉన్న నేపథ్యంలో ఈ మూడు ప్రాజెక్టులను కొనసాగించి పూర్తి చేయాలని నిర్ణయమైందన్నారు.

## మంత్రివర్గ నిర్ణయాలివే..

అమరావతి నిర్మాణ ప్రతిపాదనలను కేబినెట్ ఆమోదించింది. మూడేళ్లలో నిర్మాణాలు పూర్తి చేయాలని నిర్ణయించింది. గత ప్రభుత్వం మూడు రాజధానుల పేరిట నాటకాలాడి రాష్ట్రానికి రాజధానే లేకుండా చేసిందని, కూటమి ప్రభుత్వం తెలుగు వారు గర్వపడేలా రాజధాని అమరావతిని అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించాలని నిర్ణయించిందన్నారు. ఇప్పటికే ప్రపంచ బ్యాంకు, ఏడీబీ ఋణాలు మంజూరయ్యాయని, హడ్కో నుండి రూ.11,000 కోట్లు, జర్మనీ ఫైనాన్సు కంపెనీ కేఎఫ్‌డబ్ల్యూ నుండి రూ.5,000 కోట్లు (రూ.16,000 కోట్లు), ఇతర నిధుల సమీకరణకు కమిషనర్, ఏపీసీఆర్డీఏ అనుమతివ్వాలని చేసిన ప్రతిపాదనకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ నిధులతో ఐఏఎస్ అధికారులు, గెజిటెడ్ అధికారుల, నాల్గవ తరగతి ఉద్యోగుల క్వాటర్ల నిర్మాణం, వరద మిటిగేషన్ పనులకు, రహదారులు, మౌలిక వసతుల కల్పనకు 45ఇంజనీరింగ్ పనులను రూ.33,137.98 కోట్లతో చేపట్టేందుకు సిఆర్డిఏను ప్రభుత్వం అనుమతించింది. ఏపీ రియల్ ఎస్టేట్ అపిలేట్ ట్రిబ్యునల్‌కు 14 పోస్టుల మంజూరుకు చేసిన ప్రతిపాదనలకు కేబినెట్ ఓకే చెప్పింది.

గ్రామకంఠం భూముల సర్వే మరియు రికార్డింగ్ కోసం గత ప్రభుత్వం 6,688 గ్రామాల్లో రీ-సర్వే చేయిస్తే, దాదాపు 1.95 లక్షల గ్రీవెన్సులు ప్రభుత్వానికి అందాయని, అందులో 48,899 జాయింట్ ల్యాండ్ పార్సిల్ మ్యాపింగ్ స్లిట్టింగ్ కోసం అంటే సబ్ డివిజన్ చేసేందుకు అర్జీలు వచ్చాయి. వాటిని నిర్దుష్ట సమయంలో సబ్ డివిజన్ చేసేందుకు మరియు రూ.550/-ల ఫీజును కూడా చెల్లించకుండా చేసేందుకు మంత్రి మండలి ఆమోదించింది. ఇక, చిత్తూరు జిల్లా తమ్మిగానిపల్లెలో ఎల్‌పిఎంనెం.436 కింద నూతన కృషి విజ్ఞాన కేంద్రస్థాపనకు 50.21 ఎకరాల ప్రభుత్వ భూమిని రిజిస్ట్రార్ ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయానికి బదిలీ చేసే ప్రతిపాదనకు కేబినెట్ ఓకే చెప్పింది. కర్నూలు జిల్లా రూరల్ మండలం బి తాండ్రపాడులోని 5 ఎకరాల భూమిని స్టేట్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్‌కు బదలాయించేందుకు మంత్రిమండలి ఓకే చెప్పింది. వివిధ జిల్లాలో వరద ముంపుకు గురైన ప్రాంతాల రైతులకు రుణాలు రీషెడ్యూలు చేస్తూ.. రూ.50 వేలలోపు రుణాల మంజూరుకు స్టాంప్‌డ్యూటీ, యూజర్ చార్జీలు మినహాయింపునిస్తూ.. 25 మార్చివరకూ ఉత్తర్వులు అమల్లో ఉండేలా ఆదేశాలిచ్చింది.

ధాన్యం కొనుగోలు కోసం మార్క్ ఫెడ్ ద్వారా అదనంగా రూ.వెయ్యి కోట్ల రుణానికి ఆమోదం తెలిపింది. అందుకు ప్రభుత్వ హామీ ఇవ్వడంతో పాటు నేషనల్ కోఆపరేటివ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ నుండి రాష్ట్ర పౌర సరఫరాల కార్పొరేషన్ లిమిటెడ్‌కు బదిలీ చేయాలన్న ప్రతిపాదనలనూ ఆమోదించింది. ధాన్యం కొనుగోలు చేసిన ఆరేడు గంటల్లోనే సొమ్ము చెల్లింపు జరుగుతోంది. రైతుల నుంచి ధాన్యం తీసుకున్న వెంటనే సొమ్ము చెల్లించేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని సీఎం ఆదేశించినట్టు మంత్రి పార్థసారథి మీడియాకు వివరించారు. రాష్ట్ర విభజన చట్టం ప్రకారం తెలంగాణకు బదలాయించిన మార్కెటింగ్ ఏఙ జివి రమేశ్‌కుమార్ సర్వీసును ఏపిలో రిటైర్మెంట్ వరకూ కొనసాగేలా సూపర్ న్యూమరరీ పోస్టు కల్పించేందుకు కేబినెట్ ఓకే చేసింది. అలాగే, పోలవరం ఎడమకాల్వ రీటెండరుకు అనుమతినిచ్చింది. బుడమేరు, పది జిల్లాల్లోని వరద ప్రాంతాల్లో రుణాల రీషెడ్యూలుకు, పుంగనూరు బ్రాంచ్ కెనాల్ లైనింగ్ పనులకు కేబినెట్ ఓకే చెప్పింది. జూన్, జూలైకల్లా పనుల పూర్తికి నిర్ణయం తీసుకుంది. జ్యుడీషియల్ ప్రివ్యూ న్యాయమూర్తి పదవి ఖాళీగా ఉన్నందున ఎలాంటి ప్రివ్యూ లేకుండానే టెండర్ల ప్రక్రియ పూర్తి చేసేందుకు చేసిన ప్రతిపాదనను మంత్రిమండలి ఆమోదించింది.

విద్యుత్ శాఖలో-క్లీన్ ఎనర్జీ కోసం ఎన్టీపీసీ ద్వారా పెట్టుబడుల కోసం జాయింట్ వెంచర్ ఏర్పాటు, రూ.1.70 లక్షల కోట్ల పెట్టుబడులతో విద్యుదుత్పత్తి యూనిట్ల ఏర్పాటుకు కేబినెట్ ఆమోదించింది. రాష్ట్రంలో రూ.1.87 లక్షల కోట్ల పెట్టుబడి పెట్టేందుకు ఎన్టీపీసీ సిద్ధమైంది. ఇంధనరంగంలో ఆంధ్రప్రదేశ్‌ను అగ్రగామి చేసే క్రమంలో ఇదో కీలక అడుగు. ఈ మేరకు సీఎం చంద్రబాబు మంత్రులు లోకేశ్, గొట్టిపాటి సమక్షంలో ఒప్పందం కూడా జరిగింది. దీంతో రాష్ట్రానికి రూ.20,620 కోట్ల ఆదాయం రానుంది. లక్షా 6 వేలమందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. సౌర, పవన, పంప్డ్ స్టోరేజీ, గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియా వంటి పునరుత్పాదక విద్యుత్‌రంగ ప్రాజెక్టులను ప్రోత్సహించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుంది. ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీలో భాగంగా వచ్చే ఐదేళ్లలో 78.50 గిగావాట్ల సౌరశక్తి,35 గిగావాట్ల పవన శక్తి,22 గిగా వాట్ల పంప్డ్ స్టోరేజీ, 1.50 ఎంఎంటీపీఏ గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి సాధించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని మంత్రి కొలుసు పార్థసారథి వివరించారు.

రాష్ట్రంలోని 475 జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజనం అందించేందుకు కేబినెట్ ఓకే చెప్పింది. 41 లక్షలమంది విద్యార్థులకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరనుంది. మునుపటి ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేసినప్పటికీ, వైసీపీ హయాంలో పథకాన్ని రద్దు చేశారు. ఈ పథకాన్ని మళ్లీ ప్రారంభించనున్నారు. దీంతో విద్యార్థులకు బలవర్ధక ఆహారం అందించడంతోపాటు కాలేజీల్లో విద్యార్థుల చేరిక మరియు హాజరు శాతం పెరుగుతాయని, అల్పాదాయ వర్గాలపైన ఆర్థిక భారం తగ్గుతుందనే సదుద్దేశంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

రాష్ట్రంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు, ఏపీ మోడల్ స్కూల్స్, రెసిడెన్షియల్ విద్యా సంస్థలు మరియు హైస్కూల్ ప్లస్ విద్యా సంస్థలకు రూ.32.45 కోట్ల అంచనా వ్యయంతో 2025-26 విద్యా సంవత్సరం నుంచి "సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర" కింద పాఠ్య పుస్తకాలు, వృత్తిపరమైన పాఠ్య పుస్తకాలు, పోటీ పరీక్షల మెటీరియల్, రికార్డ్ బుక్స్, నోట్‌బుక్‌లు కొనుగోలు చేసి సరఫరా చేసే ప్రతిపాదనకు మంత్రిమండలి ఆమోదం తెలిపింది. ప్రభుత్వ జూనియర్ కాలేజీలు ప్రస్తుతం ఇంటర్ విద్యకే పరిమితం కాగా ప్రైవేటు జూనియర్ కాలేజీలు జేఈఈ, నీట్ అంటూ అదనపు కోచింగ్ ఇస్తున్నాయి. వాటిపై విద్యార్థులు, తల్లిదండ్రులు ఆసక్తి చూపిస్తున్నారు. దీనిని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ఇకపై ప్రభుత్వ కాలేజీల్లోనూ అదే విధానం అమలు చేయాలని నిర్ణయించింది. కార్పొరేట్ కాలేజీల సలహాలు తీసుకుని స్టడీ మెటీరియల్స్ తయారుచేసింది. వాటిని విద్యార్థులకు అందించే కిట్‌తోపాటు వచ్చే ఏడాదినుంచి అందిస్తారు. గణితం, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ సబ్జెక్టులున్న విద్యార్థులకు మెటీరియల్ ఇస్తారు. రోజూ ఇంటర్ సబ్జెక్టులు బోధిస్తూనే అదనంగా జేఈఈ, నీట్ అంశాలను బోధిస్తారు. ప్రభుత్వ సలహాదారులు చాగంటి కోటేశ్వరరావుచే మోరల్ ఎడ్యుకేషన్‌పై ప్రవచనాలను విద్యార్థులకు ఇప్పించాలనే నిర్ణయాన్ని ప్రభుత్వం తీసుకుంది.

# సున్నిత అంశాలపై ఆచితూచి మాట్లాడండి

### మంత్రులకు చంద్రబాబు హితవు

అమరావతి (చైతన్య రథం): సున్నిత అంశాలపై జాగ్రత్తగా మాట్లాడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రులకు సూచించారు. మంచి ఉద్దేశంతో మాట్లాడినా.. చెడుగా ప్రచారం చేసేవారుంటారని జాగ్రత్త చెప్పారు. ఇవాళ అంబేద్కర్ విషయమై ఢిల్లీలో జరిగిన వ్యవహారం కూడా ఈ తరహాలోనిదేనని అన్నారు. ఢిల్లీ పరిణామాలపై మంత్రులతో చర్చించారు. "గతంలో వ్యవసాయం దండగ అని అనకపోయినా.. అన్నట్లు నాపై ప్రచారం చేశారు. కాంగ్రెస్ హయాంలో అంబేద్కర్‌కు తగిన గౌరవం లభించలేదు. అంబేద్కర్ ఓడిపోయింది కూడా కాంగ్రెస్ హయాంలోనే. వీపీ సింగ్ హయాంలో పార్లమెంట్ ఆవరణలో విగ్రహం ఏర్పాటు చేశారు. అంబేద్కర్‌కు ఎవరి ద్వారా గుర్తింపు వచ్చిందనే దానిపై చర్చించాలి" అని మంత్రులకు సూచించారు.



# అద్దంకి అభివృద్ధికి సహకరించండి

### - మంత్రి నారాయణకు మంత్రి గొట్టిపాటి వినతి

అమరావతి (చైతన్యరథం): అద్దంకి పట్టణ అభివృద్ధికి సహకరించాలని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖల మంత్రి పీ నారాయణను విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ కోరారు. సీఆర్డీఏ కార్యాలయంలో గురువారం మంత్రి నారాయణతో మంత్రి గొట్టిపాటి సమావేశమై అద్దంకి పురపాలక సంఘం అభివృద్ధిపై చర్చించారు. అద్దంకి మిని బైపాస్‌కు నిధులు కేటాయించాలని మంత్రి నారాయణను కోరారు. సీసీ రోడ్లు, డ్రైనేజ్ వ్యవస్థను మెరుగుపరిచేందుకు నిధులు కేటాయించి, అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్ఎస్‌పీ కెనాల్ కు ఇరువైపులా మినీ బైపాస్ నిర్మించేందుకు నిధులు కేటాయించాలని మంత్రి నారాయణని కోరినట్లు మంత్రి గొట్టిపాటి తెలిపారు. దీనితో పాటు అద్దంకి పట్టణంలో వీధి దీపాలకు, సీసీ రోడ్ల నిర్మాణానికి, ఇతర బ్యూటిఫికేషన్ పనుల కోసం సరిపడా నిధులను కేటాయించాలని కోరానన్నారు.



# 76 లక్షలు దాటిన సభ్యత్వాలు

- సభ్యత్వ నమోదులో టీడీపీ రికార్డు
- పార్టీపై ప్రజా విశ్వాసానికి నిదర్శనం
- రూ.5 లక్షల బీమా అందించే పార్టీ టీడీపీ
- శాశ్వత సభ్యత్వ నిధులూ శ్రేణుల సంక్షేమానికే..
- త్వరలోనే నామినేటెడ్ పదవుల మరో లిస్టు
- సూపర్ సిక్స్‌ను అమలు చేసి చూపిస్తా
- పార్టీ నేతలతో చంద్రబాబు టెలికాన్ఫరెన్స్

అమరావతి (చైతన్య రథం): 76 లక్షలకుపైగా సభ్యత్వాల నమోదుతో దేశంలోనే చరిత్ర సృష్టించామని, అందరి భాగస్వామ్యంతోనే ఇది సాధ్యమైందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఇప్పటివరకు తెలుగు రాష్ట్రాల్లో 76,89,103 మంది పార్టీ సభ్యత్వం తీసుకున్నారన్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంపై పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నేతలు, కార్యకర్తలతో చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. పార్టీపై నమ్మకం, విశ్వాసంతో ప్రజలు సభ్యత్వం తీసుకుంటున్నారని పేర్కొన్నారు. ప్రతి నలుగురిలో ఒకరు తెదేపా సభ్యులుగా చేరాలనుకుంటున్నారని వ్యాఖ్యానించారు. దేశంలో ఏ పార్టీకిలేని కార్యకర్తల బలం తెదేపాకి ఉందని, అది మెంబర్‌షిప్ ద్వారా మరోసారి నిరూపితమైందని స్పష్టం చేశారు. కార్యకర్తల సంక్షేమ నిధి ద్వారా రూ.135 కోట్లు పార్టీ శ్రేణులకు ఖర్చు చేశామని గుర్తు చేశారు. రూ.100 సభ్యత్వంతో రూ.5 లక్షల బీమా అందించే ఏకైక పార్టీ తెదేపా అని తెలిపారు. అలాగే, పార్టీ తొలిసారి ప్రవేశపెట్టిన శాశ్వత సభ్యత్వాలను 685మంది తీసుకున్నారన్నారు. శాశ్వత సభ్యత్వం ద్వారా వచ్చిన నిధిని కార్యకర్తల కోసం ఖర్చు చేస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు. శాశ్వత సభ్యత్వం తీసుకున్న నియోజకవర్గాల్లో మంగళగిరి 71, జీడీ నెల్లూరు 38, పెదకూరపాడు 37తో ముందు వరసలో ఉన్నాయన్నారు. ఈ నెల 30లోపు సభ్యత్వ నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని, సభ్యత్వం తీసుకున్న వారికి త్వరలోనే కార్డులు అందిస్తామని వెల్లడించారు. 'సభ్యత్వం తీసుకున్న వారికి వచ్చే జనవరి నుండి బీమా అమలవుతుంది. అయినప్పటికీ ఇప్పటికే ప్రమాదంలో చనిపోయిన కార్యకర్తల కుటుంబాలకు రూ.2 లక్షల ఆర్థిక సాయం పార్టీ తరపున అందిస్తాం. ఎంపీలు, ఎమ్మెల్యేలుగా గెలిచి నేడు అధికారంలో ఉన్నారంటే దానికి కారణం పార్టీ కోసం పని చేసిన కార్యకర్తలే. టీడీపీ బలం కార్యకర్తలే.. పార్టీని కాపాడింది వారే. కార్యకర్తలకు న్యాయం చేసి ఆదుకోవాల్సిన బాధ్యత మనపై ఉంది. నేతలు ఈ విషయంలో చొరవ చూపాలి' అని చంద్రబాబు పిలుపునిచ్చారు. కార్యకర్తల మనోభావాలు దృష్టిలో పెట్టుకుని నాయకులు పని చేయాలని, పార్టీ జెండా మోసింది... మోసేది కార్యకర్తలేనంటూ.. వారిని నిత్యం



గౌరవించాలన్నారు. ఇప్పటికే మెజార్టీ నామినేటెడ్ పదవులు భర్తీ చేశామని, మిగతా పదవులు త్వరలో భర్తీ చేస్తామన్నారు. అందరి అభిప్రాయాలు తీసుకోవడంతో పాటు మెరిట్ ప్రకారం రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గస్థాయిలో నామినేటెడ్ పదవులు కేటాయిస్తున్నామని, ఇటీవల జరిగిన సాగునీటి సంఘాల ఎన్నికల్లోనూ కూటమే పైచేయి సాధించిందన్నారు. గత ప్రభుత్వం నీరు –చెట్టు కింద చేసిన పనులకు బిల్లులను చెల్లించకుండా ఇబ్బందులు పెట్టింది. కొందరి అకౌంట్లు కూడా మూసేసింది. ఈ సమస్యను కూడా త్వరలో పరిష్కరిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు.

ఎన్డీయే ప్రభుత్వం శాశ్వతంగా అధికారంలో ఉంటే రాష్ట్రానికి, ప్రజలకు మంచి జరుగుతుందని చంద్రబాబు పిలుపునిచ్చారు. అధికారంలోకి వచ్చాక సమస్యలు పరిష్కరించుకుంటూ పాలన గాడిన పెట్టామని, కూటమి ప్రభుత్వం చేపట్టిన అధికారిక కార్యక్రమాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను శ్రేణులు ప్రజల్లోకి తీసుకెళ్లాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా వాట్సాప్ గవర్నెన్స్ విధానం తెస్తున్నామని అంటూ.. దీని ద్వారా నేరుగా ప్రజల సెల్‌ఫోన్‌కే అవసరమైన సర్టిఫికేట్లు పంపిస్తామన్నారు. గ్రామాల్లో కూడా అభివృద్ధి పనులు మొదలయ్యాయంటూ.. నరేగాలో రూ.4,500 కోట్లతో 30 వేల పనులకు శ్రీకారం చుట్టామని వెల్లడించారు. సూపర్ - 6 పథకాల అమలుకు కట్టుబడి ఉన్నామని, ఇప్పటికే ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్ల పథకాన్ని అమలు చేశామన్నారు. పార్టీకి ఎవరూ చెడ్డపేరు తీసుకురావొద్దని అంటూ... అలాంటి వారిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. 6 నెలల కాలంలో అనేక సవాళ్లు, అవరోధాలు ఉన్నా మంచి ఫలితాలు సాధించామని పార్టీ జాతీయాధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు.

# యువతకు ఉద్యోగాలే లక్ష్యం

## 3 సంస్థలతో సీడాప్ ఒప్పందాలు

- మంత్రి లోకేష్ సమక్షంలో ఎంఓయూలు
- విదేశాల్లో ఉద్యోగాల కల్పనకు 2కామ్స్‌తో కీలక ఒప్పందం

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలోని యువతకు ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా సీడాప్ (సొసైటీ ఫర్ ఎంప్లాయ్‌మెంట్ జనరేషన్ అండ్ ఎంటర్‌ప్రైజ్ డెవలప్ మెంట్ ఇన్ ఆంధ్రప్రదేశ్) 3 ప్రధాన సంస్థలతో కీలక ఒప్పందాలు చేసుకుంది. ఉండవల్లి నివాసంలో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సమక్షంలో సీడాప్ చైర్మన్ గునుపాటి దీపక్ రెడ్డి ఆధ్వర్యాన గురువారం ఈ ఒప్పందాలు జరిగాయి. 2 కామ్స్ గ్రూప్, ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ, సెంచూరియన్ సంస్థలతో ఈ అవగాహన ఒప్పందాలు కుదుర్చుకున్నారు.

రాష్ట్రంలో ఎంటర్‌ప్రైజ్ డెవలప్ మెంట్, స్వయం ఉపాధి, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల ఆదాయాన్ని పెంచడం, అదనపు ఆదాయం కల్పించడం ఈ ఒప్పందాల ప్రధాన లక్ష్యం. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... రాష్ట్రంలో యువతకు రాబోయే ఐదేళ్లలో 20లక్షల ఉద్యోగాల కల్పించేందుకు ప్రజాప్రభుత్వం చిత్తశుద్ధితో కృషిచేస్తున్నట్లు చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో యువతకు ఉపాధి కల్పించేందుకు సీడాప్ పెద్దఎత్తున స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తోందని తెలిపారు. యువతకు విదేశాల్లో ఉద్యోగాలు కల్పించేలా అవసరమైన శిక్షణ ఇచ్చేందుకు సీడాప్ ముందుకు రావడం



అభినందనీయమన్నారు.

సీడాప్ చైర్మన్ గునుపాటి దీపక్‌రెడ్డి మాట్లాడుతూ... సీడాప్ ఆధ్వర్యాన వివిధ రంగాల్లో యువతకు పెద్దఎత్తున స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు కల్పిస్తున్నామని తెలిపారు. కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ సహకారంతో అమలుచేస్తున్న దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ్ కౌశల్య యోజన (డిడియుజికెవై) లక్ష్యానికి అనుగుణంగా ఎంప్లాయ్ మెంట్ ఓరియంటెడ్ స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్, వీసా సపోర్టు కార్యక్రమాలను సీడాప్ అందిస్తోందని చెప్పారు.

### 2కామ్స్ ద్వారా యువతకు విదేశీ ఉద్యోగాలు

జర్మనీతోపాటు అంతర్జాతీయంగా డిమాండ్ కలిగిన వృత్తినిపుణులకు ఉద్యోగాలు కల్పించేలా సీడాప్, 2కామ్స్ సంస్థల మధ్య ఒప్పందం కుదిరింది. హెల్త్ కేర్ తో పాటు ఇతర రంగాల్లో స్కిల్డ్, అన్ స్కిల్డ్ అభ్యర్థులకు తాము విదేశాల్లో ఉద్యోగాలు కల్పిస్తామని 2కామ్స్ గ్రూప్ సిఇఓ ప్రశాంత్ పాషియా తెలిపారు. తొలివిడతగా రాబోయే రెండేళ్లలో 2000 మంది అభ్యర్థులను విదేశాల్లో ఉద్యోగాలు కల్పిస్తామని అన్నారు. 2కామ్స్ సూచన మేరకు విదేశాల్లో డిమాండ్ ఉన్న ఆయా రంగాల్లో వృత్తినిపుణులకు సీడాప్ సంస్థ స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ ఇస్తుందని తెలిపారు. జర్మనీలో 1100మంది స్కిల్డ్ నర్సులు,400మంది స్కిల్డ్ మెకాట్రానిక్స్, 300మంది ఇండస్ట్రియల్ ఎలక్ట్రీషియన్స్‌లకు, ఖతార్, దోహాలో 200మంది హెూమ్ కేర్ నర్సులకు తాము ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పారు. ఈ మేరకు 2కామ్స్ కన్సల్టింగ్ ప్రైవేట్ లిమిటెడ్ వైస్ ప్రెసిడెంట్ ఎం.అగస్టీన్, సీడాప్ సిఇఓ నారాయణ స్వామి ఎంఓయుపై సంతకాలు చేశారు. ఒప్పందం ప్రకారం అంతర్జాతీయ ఉద్యోగాలకు అవసరమైన శిక్షణా కార్యక్రమాలను సీడాప్ నిర్వహిస్తుంది. భాషా శిక్షణ, వీసా ప్రాసెసింగ్, విదేశీ ప్లేస్‌మెంట్‌కు అవసరమైన మద్దతు 2కామ్స్ సంస్థ అందిస్తుంది.

### గ్రామీణ యువత ఉపాధి కోసం సెంచూరియన్‌తో ఒప్పందం

2029 నాటికి ఆంధ్రప్రదేశ్‌లో 30వేల ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల స్థాపనకు ఔత్సాహికులను ప్రోత్సహించేందుకు 679మంది డిస్ట్రిక్ట్ రిసోర్స్ పర్సన్స్ (డిఆర్‌పి)లకు శిక్షణ ఇచ్చేలా ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ, సీడాప్ మధ్య మరో అవగాహన ఒప్పందం కుదిరింది. డిఆర్‌పి ఉద్యోగాల కోసం అర్హత కలిగిన నిరుద్యోగ యువతను గుర్తించడం, ఎంపిక చేయడం, శిక్షణ ఇవ్వడం వంటి కార్యక్రమాలను సీడాప్ చేపడుతుంది.

ఈ మేరకు ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ సిఇఓ గెడ్డం శేఖర్ బాబు, సీడాప్ సిఇఓ నారాయణస్వామి ఎంఓయుపై సంతకాల చేశారు. ఏపీ లోని గ్రామీణ ప్రాంతాల్లో 18-35 సంవత్సరాల మధ్య వయసు కలిగిన స్కూలు, కళాశాల డ్రాపౌట్స్ ను గురించి పరిశ్రమల అవసరాలకు తగ్గట్టుగా వారికి శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించేలా నెల్లిమర్లలోని కట్ మ్యాప్ (సెంచూరియన్ యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్, ఆంధ్రప్రదేశ్), సీడాప్ నడుమ మరో అవగాహన ఒప్పందం కుదిరింది. ఈ అవగాహన ఒప్పందంపై కట్ మ్యాప్ రీజనల్ డైరక్టర్ జెఎం రావు, సీడాప్ సిఇఓ సంతకాలు చేశారు. స్వయం ఉపాధి-ఆధారిత నైపుణ్య కార్యక్రమాలను అభివృద్ధి చేయడం, దుస్తుల తయారీ, ఆటో విడిభాగాలు, డ్రాగన్ ఫ్రూట్ సాగు, స్మార్ట్ వ్యవసాయం, డ్రోన్ టెక్నాలజీ వంటి రంగాలలో ఎంటర్‌ప్రైజ్ క్లస్టర్‌లను రూపొందించి యువతకు శిక్షణ ఇస్తారు. రాబోయే రెండేళ్లలో 30 వేల మందికి ఉపాధి కల్పించేలా ఒప్పందం కుదిరింది.





చైతన్యరథం

# యువత చేతిలోనే దేశ భవిష్యత్

- కష్టపడితే విజయం మీ సొంతం
- లక్ష్యంతో ముందుకెళితే అద్భుతాలు సృష్టించవచ్చు
- ఐటీ రంగంలోనూ మహిళలు రాణించడం సంతోషకరం
- నిత్యం ప్రజల గురించి ఆలోచించే చంద్రబాబే నాకు స్ఫూర్తి
- కుప్పం డిగ్రీ కాలేజీ విద్యార్థులతో ముఖాముఖిలో నారా భువనేశ్వరి





కుప్పం (చైతన్యరథం): పట్టుదల, దృఢ సంకల్పం ఉంటే విజయం మన సొంతమవుతుందని, ఒక ప్రణాళిక ప్రకారం కష్టపడితే ఏదైనా సాధించవచ్చని సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి అన్నారు. మన దేశ భవిష్యత్ యువత చేతిలోనే ఉందన్నారు. కుప్పం ప్రభుత్వ డిగ్రీ కాలేజీ విద్యార్థులతో గురువారం ముఖాముఖి నిర్వహించిన భువనేశ్వరి మాట్లాడుతూ పిల్లల భవిష్యత్ బాగుండాలని తల్లిదండ్రులు ఎంతో కష్టపడి చదివిస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందని ఉద్బోధించారు.



### నా కాలేజీ రోజులు గుర్తొస్తున్నాయి

విద్యార్థులను చూస్తుంటే నా కాలేజీ రోజులు గుర్తొస్తున్నాయి. నేనూ మీలాగే సరదాగా గడిపాను. కాలేజ్ రోజులు జీవితాంతం గుర్తుంటాయి. నేను చదువుకుంటూ ఉండగా 19 ఏళ్లకే పెళ్లి చేశారు. నాకు ఆ వయసులో ఏమీ తెలీదు. నా భర్త చంద్రబాబు నాపై నమ్మకంతో హెరిటేజ్ బాధ్యతలు అప్పగించారు. ఒక చాలెంజ్‌గా తీసుకుని పనిచేశానని భువనేశ్వరి తెలిపారు.

### బాగా చదివి ఉన్నతస్థానాలకు వెళ్లాలి

ఆటపాటలే కాదు కెరీర్ పైనా విద్యార్థులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. విజయం ఊరికే ఏమీ రాదు.. కష్టపడకుండా వచ్చేది ఏదీ నిలబడదు. ఎంత హార్డ్ వర్క్ చేస్తే అంత ఉన్నత స్థానాలకు మనం చేరుకోగలము. విజయానికి దగ్గరి దారి ఉండదు. విద్యార్థి దశ నుంచే లక్ష్యంతో ముందుకెళితే అద్భుతాలు సృష్టించవచ్చు. నేను నా కుమారుడు లోకేష్‌కి కూడా అదే చెప్పేదాన్నని భువనేశ్వరి వివరించారు.



### అన్ని రంగాల్లోనూ మహిళలదే హవా

ఒకప్పుడుమహిళలు ఇంటికే పరిమితమయ్యేవాళ్లు. తర్వాత పరిస్థితులు మారాయి. అన్నిరంగాల్లోనూ మహిళలు ముందుంటున్నారు. మహిళలు తలుచుకుంటే సాధించలేనిది ఏమీ లేదు. ఐటీ రంగంలో కూడా మహిళలు అద్భుతంగా రాణిస్తున్నారు. మగవారితో సమానంగా ప్రతిభ కనబరుస్తున్నారని భువనేశ్వరి అన్నారు.

### కుప్పం అభివృద్ధి మా బాధ్యత

సీఎం చంద్రబాబు ఎప్పుడూ ప్రజల గురించే ఆలోచిస్తారు. ప్రజలకు సేవ చేయాలని తపిస్తారు. ఇప్పుడు స్వర్ణాంధ్ర-విజన్ 2047 లక్ష్యంతో ముందుకెళుతున్నారు. పేదరికం లేని సమాజమే ఆయన లక్ష్యం. చంద్రబాబుని సొంత బిడ్డగా భావిస్తూ ఆయనపై ప్రేమాభిమానాలు చూపిస్తున్న కుప్పం నియోజకవర్గ ప్రజల రుణం మేము ఎన్నటికీ తీర్చుకోలేము. కుప్పం అభివృద్ధి మా బాధ్యత. రాబోయే ఐదేళ్లలో కుప్పంను అభివృద్ధిలో దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతామని భువనేశ్వరి ఉద్ఘాటించారు.

ఈ సందర్భంగా కుప్పం డిగ్రీ కాలేజీ ఆవరణలో ప్లే గ్రౌండ్ ఏర్పాటు చేయాలని విద్యార్థులు కోరగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని భువనేశ్వరి హామీ ఇచ్చారు. అనంతరం కాలేజీ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శ్రీకాంత్ సహా పలువురు టీడీపీ నేతలు పాల్గొన్నారు.

# ఉచిత శిక్షణ సద్వినియోగం చేసుకుని.. ఉపాధ్యాయులుగా ఎంపికై సేవ చేయండి

- డీఎస్సీ అభ్యర్థులతో ముఖాముఖిలో భువనేశ్వరి

కుప్పం (చైతన్యరథం): ఎన్టీఆర్ ట్రస్ట్ అందిస్తున్న ఉచిత కోచింగ్‌ను సద్వినియోగం చేసుకుని డీఎస్సీ అభ్యర్థులు ఉపాధ్యాయ పోస్టులకు ఎంపికై విద్యారంగానికి సేవ చేయాలని సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి ఆకాంక్షించారు. కుప్పం పర్యటనలో భాగంగా ఉచిత శిక్షణ తీసుకుంటున్న డీఎస్సీ అభ్యర్థులతో గురువారం నిర్వహించిన ముఖాముఖిలో భువనేశ్వరి మాట్లాడుతూ 2009లో మన ట్రస్ట్ తరఫున డీఎస్సీ కోచింగ్ తీసుకున్న 36 మందికి టీచర్ పోస్టులు వచ్చాయని తెలిపారు. 2017లో ఎన్టీఆర్ ట్రస్ట్ తరఫున కోచింగ్ తీసుకున్న 36 మంది ఆర్మీకి సెలెక్ట్ అయ్యారు. 2012లో డీఎస్సీలో 16 మంది, 2017 డీఎస్సీలో 27 మంది ఎంపికయ్యారు. 2018లో ట్రస్ట్ తరఫున శిక్షణ తీసుకున్న వారిలో 12 మంది కానిస్టేబుల్ పోస్టులకు ఎంపికయ్యారు. పదేళ్లుగా పెద్దసంఖ్యలో విద్యార్థులు మన ట్రస్ట్ ద్వారా శిక్షణ తీసుకుని ఎంసెట్‌లో మెరుగైన ఫలితాలు సాధించారు. ఈ ఉచిత డీఎస్సీ కోచింగ్‌ని అభ్యర్థులు సద్వినియోగం చేసుకుని ఉపాధ్యాయులుగా ఎంపికై సేవలు అందించాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు అభ్యర్థులు మాట్లాడుతూ.. కోచింగ్ ద్వారా నిరుపేదలందరికీ మేలు జరుగుతోందని చెప్పారు. వీరిలో ఒక అభ్యర్థి మాట్లాడుతూ తనకు ఉద్యోగం వచ్చిన తర్వాత తిరిగి ట్రస్ట్‌కే సేవలు అందిస్తానని చెప్పారు. మరో అభ్యర్థి సీఎం చంద్రబాబు నాయుడు తనకు రోల్ మోడల్ అన్నారు. అనంతరం డీఎస్సీ అభ్యర్థులకు భువనేశ్వరి పుస్తకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఎన్టీఆర్ ట్రస్ట్ సీఈవో రాజేంద్ర కుమార్, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ మునిరత్నం సహా పలువురు నేతలు పాల్గొన్నారు.





చైతన్యరథం

# అభివృద్ధిలో దేశానికే ఆదర్శంగా కుప్పం

- తీర్చిదిద్దుతామని నారా భువనేశ్వరి ఉద్ఘాటన
- ఎన్టీఆర్ ట్రస్ట్ తరపున మహిళలకు ఆర్థిక చేయూత
- ఉచితంగా డీఎస్సీ కోచింగ్, మెటీరియల్
- కుప్పం స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లో అదనపు తరగతులను ప్రారంభించిన భువనేశ్వరి





కుప్పం (చైతన్యరథం): కుప్పం మహిళలకు జీవనోపాధి కల్పించి ఆర్థికంగా బలోపేతమే చేయడమే లక్ష్యంగా స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ప్రారంభించామని సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి చెప్పారు. కుప్పం స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లో అదనపు కోర్సులను భువనేశ్వరి గురువారం ప్రారంభించారు. మహిళలు తయారు చేసిన జ్యూట్ బ్యాగులు, పలు ఉత్పత్తులను పరిశీలించారు. స్కిల్ సెంటర్లో ఉన్న పరికరాలు, వాటి పనితీరు, ఉత్పత్తుల మార్కెటింగ్, తయారీ ఖర్చు, ఆదాయం, తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా భువనేశ్వరి మాట్లాడుతూ ..ఇప్పటి వరకు కుప్పం స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రంలో 165 మంది శిక్షణ తీసుకున్నారని తెలిపారు. ఎంత మంది మహిళలు వచ్చినా వారికి శిక్షణ ఇప్పించడానికి మేం సిద్ధంగా ఉన్నాం. ఈ కేంద్రంలో శిక్షణ తీసుకున్న వారికి ఎన్టీఆర్ ట్రస్టు నుండి ఉచితంగా కుట్టు మిషన్ అందిస్తున్నాం. మహిళలు కుట్టిన వస్త్రాలు, ఉత్పత్తు



లకు మార్కెటింగ్ కల్పించేందుకు చర్యలు తీసుకుంటు న్నాం. జ్యూట్ బ్యాగులు, గాజుల తయారీలోనూ శిక్షణ అందిస్తున్నాము. అలాగే ఉచితంగా డీఎస్సీ కోచింగ్‌తో పాటు మెటీరియల్స్ కూడా ఇస్తున్నాం.

ప్రస్తుతం ఈ డీఎస్సీ శిక్షణా కేంద్రంలో 150 మంది శిక్షణ పొందుతున్నారు. కుప్పం ఏరియా ఆస్పత్రిలో త్వరలో బ్లడ్ బ్యాంక్ ఏర్పాటుకానుంది. ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా ఇప్పటికే హైదరాబాద్‌లో సివిల్స్ కోచింగ్ సెంటర్ నిర్వహి స్తున్నాం. ఆసక్తి ఉన్నవారు ఎవరైనా అక్కడికి వచ్చి ఉచితంగా కోచింగ్ తీసుకోవచ్చు. కుప్పంలో పేద విద్యార్థులకు కోచింగ్ ఇచ్చేందుకు ఢిల్లీకి చెందిన క్రాక్ అకాడమీ ముందుకు వచ్చింది. త్వరలో అది కుప్పంలో ప్రారంభమవుతుంది. కుప్పం నియోజకవర్గాన్ని



అభివృద్ధిలో దేశానికే రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతామని భువనేశ్వరి ఉద్ఘాటించారు.







## 100 అడుగుల ఎన్టీఆర్ విగ్రహం..

# ఎన్టీఆర్ నాలెడ్జ్ సెంటర్‌కు స్థలం

- తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి సానుకూల స్పందన
- కృతజ్ఞతలు తెలిపిన లిటరేచర్ కమిటీ చైర్మన్ జనార్దన్

హైదరాబాద్(చైతన్యరథం): ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ చైర్మన్ టి.డి.జనార్దన్, సభ్యుడు మధుసూదన రాజు, నందమూరి రామకృష్ణ, తెలంగాణ వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గురువారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిశారు. ఈ సందర్భం గా గత ఏడాదిన్నర కాలంగా ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. హైదరాబాద్‌లో 100 అడుగుల ఎత్తుతో ఎన్టీఆర్ విగ్రహాన్ని నెలకొల్పాలన్న తమ సంకల్పాన్ని వివరిం చారు. దాంతో పాటు ఎన్టీఆర్ నాలెడ్జి సెంటర్‌ను ఏర్పాటు చేస్తామని,ఆ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దా లనుకుంటున్నామని.. ఇందుకు తెలంగాణ ప్రభుత్వం తరపున స్థలాన్ని కేటాయించి సహకరించా లని టి.డి.జనార్దన్, నందమూరి రామకృష్ణ కోరారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ చేస్తున్న కార్యక్రమాలను తెలుసుకున్న సీఎం రేవంత్‌రెడ్డి వారిని అభినందించారు. ఎన్టీఆర్ తెలుగు ప్రజలందరికీ ఇష్టమైన నటుడు, నాయకుడు.. ఆయన 100 అడు గుల విగ్రహం హైదరాబాద్‌లో ప్రతిష్ఠించాలన్న ప్రతి పాదనకు తమవంతు సహకారం అందిస్తామని పేర్కొ న్నారు. ముఖ్యమంత్రి సానుకూల స్పందనతో ఎన్టీఆర్ అభిమానులు సంతోషిస్తారని పేర్కొంటూ ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ తరపున టి.డి.జనార్దన్ కృతజ్ఞతలు తెలిపారు. హైదరాబాద్‌లో ప్రత్యేకించి ఔటర్ రింగ్ రోడ్డు సమీపంలో ఎన్టీఆర్ 100 అడుగుల విగ్రహం ప్రతిష్ఠాపనకు, ఎన్టీఆర్ నాలెడ్జ్ సెంటర్ ఏర్పాటు కోసం ప్రభుత్వపరంగా స్థలం కేటాయించడానికి అంగీకరించడం సంతోషకరమని హర్షం వ్యక్తం చేశారు.





# ఎన్టీఆర్ ట్రస్ట్ ప్రజాసేవకే అంకితం



- సేవా కార్యక్రమాలను మరింత విస్తరిస్తాం
- ట్రస్ట్ ద్వారా విద్యా, వైద్య రంగాల్లో ఉపాధి కల్పిస్తాం
- నారా భువనేశ్వరి స్పష్టీకరణ
- కుప్పంలో పలువురికి తోపుడు బండ్లు, కుట్టు మిషన్లు, మూడు చక్రాల వాహనాలు, వినికిడి పరికరాలు పంపిణీ

కుప్పం (చైతన్యరథం): ఎన్టీఆర్ ట్రస్ట్ ప్రజాసేవకే అంకితమని సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి స్పష్టం చేశారు. పేద ప్రజలకు చేతనైనంత సాయం చేయాలనే ఉద్దేశంతో చంద్రబాబు ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్‌ను ప్రారంభించారని, ఆయన ఆశయాలను తాను ముందుకు తీసుకెళుతున్నానని భువనేశ్వరి చెప్పారు. కుప్పం బస్టాండ్ సమీపంలోని ఎన్టీఆర్ సర్కిల్‌లో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చిరు వ్యాపారులకు తోపుడు బండ్లు, మహిళలకు కుట్టు మిషన్లు, దివ్యాంగులకు మూడు చక్రాల వాహనాలు, వినికిడి లోపం ఉన్నవారికి పరికరాలను భువనేశ్వరి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భువనేశ్వరి మాట్లాడుతూ....ఎన్టీఆర్ స్ఫూర్తితో ట్రస్ట్ తరపున అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ట్రస్ సభ్యులు, వాలంటీర్ల సహకారంతోనే ఇన్ని కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించగలుగుతున్నామన్నారు.

## సేవలను మరింత విస్తరిస్తాం

హైదరాబాద్, విశాఖపట్నం, రాజమండ్రి, తిరుపతిలో ఎన్టీఆర్ ట్రస్ట్ తరపున రక్తదాన శిబిరాలు ప్రారంభించాం. వీటి ద్వారా 8.4 లక్షల మంది లబ్ధి పొందారు. తలసేమియా వ్యాధితో బాధపడుతున్న 226 మంది చిన్నారులకు ట్రస్ట్ ద్వారా ఉచిత వైద్యం అందించాం. అలాగే ట్రస్ట్ తరపున మెడికల్ క్యాంప్స్ నిర్వహిస్తున్నాం. వీటి ద్వారా 20 లక్షల 92వేల మంది లబ్ధి పొందారు. మెడికల్ క్యాంప్స్ నిర్వహణకు రూ.22.43 కోట్లు ఖర్చు చేశాం. ఎన్టీఆర్ సంజీవని క్లినిక్స్ ద్వారా 2 లక్షల 15 వేల 601 మంది లబ్ధి పొందారు. ఉచిత మొబైల్ క్లినిక్స్‌ల ద్వారా 86 వేల మందికి వైద్యం అందించామని భువనేశ్వరి వివరించారు.

## పేద విద్యార్థులకు ఉచిత విద్య

ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా తెలంగాణలోని గండిపేటలో స్కూలు, ఉమెన్స్ డిగ్రీ కాలేజ్ నడుపుతున్నాం. దాని ద్వారా వచ్చిన లాభంతో ఆంధ్రప్రదేశ్‌లోని చల్లపల్లిలో స్కూలు నడుపుతున్నాం. ఈ స్కూల్ ద్వారా పేద పిల్లలకు, టీడీపీ కార్యకర్తల కుటుంబాల బిడ్డలకు ఉచితంగా విద్య అందిస్తున్నాం. ప్రతి ఏడాది 300 మంది విద్యార్థులకు ఉచిత విద్య, వసతి కల్పిస్తున్నాం. స్కాలర్ షిప్స్ ద్వారా 4,250 మంది లబ్ధి పొందారు. ఇందుకోసం రూ.3.44 కోట్లు ఖర్చు చేశాం.

20వేల మందికి పైగా అనాథ పిల్లలు ఇక్కడ చదువుకుని ఐటీ సహా అనేక రంగాల్లో స్థిరపడ్డారు. విద్యార్థినులకు ఎడ్యుకేషన్ స్కాలర్ షిప్ కింద రూ.2 కోట్ల 73 వేలు వెచ్చించాం. 150 మందికి ఉచితంగా డీఎస్సీ కోచింగ్ అందిస్తున్నాం. మాతో చేయిచేయి కలిపి రూపాయి తీసుకోకుండా శిక్షణ అందిస్తున్న ఫ్యాకల్టీకి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుతున్నాను. ట్రస్ట్ తరపున కుప్పంలో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ప్రారంభించాం.163 మంది మహిళలకు టైలరింగ్‌లో శిక్షణ ఇచ్చాం. ఎన్టీఆర్ ట్రస్ట్ తరపున న్యూట్రిఫుల్ యాప్ తెచ్చాం. విపత్తులు వచ్చినప్పుడు ప్రభుత్వాల కంటే ముందే స్పందించి ఎన్టీఆర్ ట్రస్ట్ తరపున ఇప్పటి వరకూ 21 లక్షల మందికి ఆపన్నహస్తం అందించామని భువనేశ్వరి తెలిపారు.












# సీఎం సహాయనిధితో పేదలకు భరోసా

- అత్యవసర వైద్యానికి తక్షణ ఆర్థికసాయం
- కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్
- తలసేమియా బాధితురాలికి రూ.10 లక్షలు

అమరావతి(చైతన్యరథం): సీఎంఆర్ఎఫ్ లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్‌వోసీ) ద్వారా వైద్యానికి సాయమందిస్తూ కూటమి ప్రభుత్వం పేదల ప్రాణాలను నిలబెడుతుంద ని కార్మిక, ఫ్యాక్టరీలు, బాయిలర్స్, వైద్య బీమా సేవల మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. సచివాలయం లోని తన కార్యాలయంలో గురువారం తూర్పుగోదావరి జిల్లా కోడూరు పాడు రూరల్ మండలం ఆల్లవరానికి చెందిన తలసేమియాతో బాధపడుతున్న పాటి యామినికి మంజూరైన సీఎంఆర్ఎఫ్ రూ.10 లక్షల లెటర్ ఆఫ్ క్రెడిట్(ఎల్‌వోసీ) చెక్కును ఆమె తండ్రి శ్రీనివాసరావుకు స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో ప్రభుత్వం బడుగుల సంక్షేమం, ఆరోగ్యంపై శ్రద్ధ పెడుతూ పూర్తి భరోసా కల్పిస్తుందన్నారు. అదేవిధంగా ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థికసాయం తక్షణమే అందజేస్తున్నట్లు చెప్పారు. ప్రైవేట్, కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఖరీదైన వైదచికిత్స చేయించుకోలేక ఆర్థిక ఇబ్బందులు పడుతు న్న ఎన్నో కుటుంబాలకు రిలీఫ్ ఫండ్ ఆసరాగా నిలు స్తుందని తెలిపారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో వైద్యం, విద్యకు పెద్దపీట వేస్తుందని వివరించారు. ఈ సందర్భంగా చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ముఖ్య మంత్రి చంద్రబాబు, మంత్రి వాసంశెట్టి సుభాష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.



